# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 289 పేజీలు - 6 సోమవారం 09 సెప్టెంబర్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు

# ఇస్తాం: సీఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 8:** అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జవహర్లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో సభ్యులకు భూకేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. "గతంలో జర్నలిస్టులకు ఇళు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. సమస్యను పరిష్కరించాల్సిన వ్యక్తులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.అలా వ్యవహరించినప్పుడే సమస్యను పరిష్కరించవచ్చు. మా ప్రభుత్వం అనేక సమస్యలకు పరిష్కారం చూపింది. వృత్తిపరమైన గౌరవం మనకు మనమే పెంచుకోవాలి" "గతంలో అసెంబ్లీ జరిగినప్పుడు జర్నలిస్టులను లోపలికి అనుమతించలేదు. మా ప్రభుత్వం వచ్చాక స్పీకర్కు నేనే అసెంబ్లీ లోపలికి జర్నలిస్టులను అనుమతించాలని కోరా. ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన జవహర్లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో 73 మంది నిజాన్ని చూడక ముందే కన్ను మూశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఫ్యూచర్ సిటీలో ఇళ్ల స్థలాలు ఇస్తాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్రెడ్డిలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విపత్తులు వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా ప్రజలను ఆదుకోవాలి

- రాకాసితండా ప్రజలు వరద కారణంగా సర్వస్వం కోల్పోయారు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్8:** తిరుమాలాయపాలెం,రాకాసి తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి,ఎంపీలు ఈటల రాజేందర్,కొండా విశ్వేశ్వర్ రెడ్డి పర్యటించారు.వరద ప్రభావం గురించి బాధితులను అడిగి తెలుసుకున్న కిషన్‌రెడ్డి బియ్యం,నిత్యవసర వస్తువులతో పాటు రగ్గులు పంపిణీ చేశారు.అనంతరం పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించారు.వరద బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన అవరసం ప్రభుత్వంపైనా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర విపత్తు నిధులను వినియోగించుకోని బాధితులకు నిత్యావసర వస్తువులతో పాటు తాత్కాలిక నివాసాలు కల్పించాలని కోరారు.ప్రకృతి సృష్టించిన వైపరీత్యం అందరం కలిసి కట్టుగా ఎదుర్కొవాలన్నారు.ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని కిషన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర బృందాలు వచ్చి సర్వే చేస్తాయని తర్వాత కేంద్రం నిధులు ఇస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నష్టాన్ని మిగిల్చిన భారీ వర్షాలు - క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు వర్ష ప్రభావిత ప్రజలు చాలా కష్టాల్లో ఉన్నారు. వారిని పూర్తి స్థాయిలో అందరం ఆదుకోవాలి.సామాజిక సంస్థలు కానీ ప్రభుత్వాలు కానీ ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది.స్టేట్ డిజాస్టర్‌కు సంబంధించిన వివరాలు 2లో



## మళ్లీ రుణమాఫీ

# రగడ..

- రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు.. కాంగ్రెస్ కౌంటర్..

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 8:** తెలంగాణలో రుణమాఫీపై మరోసారి రాజకీయ రగడ మొదలైంది. రైతు రుణమాఫీ అంశంగా విపక్ష బీఆర్ఎస్ కాంగ్రెస్‌ను టార్గెట్ చేసింది. కాంగ్రెస్ పాలన రైతులకు శాపంగా మారిందని విమర్శించారు మాజీమంత్రి హరీష్‌రావు.సీఎం రేవంత్‌రెడ్డి పూటకో మాట మాట్లాడుతూ రైతులను మోసం చేశారని మండిపడ్డారు. రుణమాఫీ కాలేదని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. 9 నెలల్లో దాదాపు 475 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తెలంగాణలో ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 20 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యిందని.. మరో 21 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదని వెల్లడించారు. మిగతా రైతులకు రుణమాఫీ ఎప్పుడు చేస్తారో చెప్పాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ పేరుతో అనేక మందికి పదవులు ఇస్తున్నారని.. వ్యవసాయ కమిషన్ రైతులను వివరాలు 2లో




# హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్-ఆప్ పొత్తు ఖరారు !

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్-ఆప్ మధ్య పొత్తు ఖరారైనట్లు సమాచారం. శని, ఆదివారాల్లో రెండు పార్టీల నాయకుల మధ్య జరిగిన వరుస సమావేశాల్లో సీట్ల సంఖ్యపై విభేదాలు తొలగినట్లు సమాచారం.ఆప్‌కు ఐదు నుంచి ఆరు సీట్లను కేటాయించినట్లు తెలుస్తోంది. ఆదివారం అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని గతంలో ఆప్ ప్రకటించినా అలా జరగలేదు. సోమవారం రెండు పార్టీల మధ్య పొత్తును ఆధికారంగా ప్రకటించే అవకాశం ఉంది. ఆదివారం తొమ్మది మంది అభ్యర్థులతో కాంగ్రెస్ రెండో జాబితాను ప్రకటించింది. 32 మంది అభ్యర్థులతో ఈ నెల 6న తొలి జాబితాను ప్రకటించిన సంగతి తెలిసిందే.

# పొంచిఉన్న మున్నేరు ముప్పు..

- ఖమ్మం జిల్లాకు డిప్యూటీ సీఎం..



**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 8:** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాకు బయల్దేరి వెళ్లారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో మున్నేరు వాగు పొంగి ప్రవహించే అవకాశం ఉండడంతో వరద ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచిస్తూ భట్టి విక్రమార్క ఖమ్మం బయలుదేరి వెళ్లారు.ఇక జిల్లాలో 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. దీంతో మున్నేరు వాగుకి మరోసారి భారీగా వరద వచ్చే అవకాశం ఉందని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారుల అందరిని అప్రమత్తం చేశారు. వరద ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో జిల్లాలోని ఉన్నత స్థాయి అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.



# తెలంగాణ ఉద్యమంలో ప్రజా కవి కాళోజీ స్ఫూర్తి ఇమిడి ఉంది : కేసీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 8:** తెలంగాణ ఉద్యమంలో ప్రజా కవి కాళోజీ స్ఫూర్తి ఇమిడి ఉందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి ( సెప్టెంబర్ 9) సందర్భంగా వారి సేవలను కేసీఆర్ స్మరించుకున్నారు. ప్రజాపక్షం నిలిచి ధిక్కారమే జీవితంగా స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన మానవతావాది కాళోజీ అని కేసీఆర్ కొనియాడారు. పుట్టుక.. చావుల మధ్య బతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజీ అని కీర్తించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తాను బయలుదేరిన నాడు నిండు మనసుతో కాళోజీ దీవించారని ఈ సందర్భంగా కేసీఆర్ గుర్తుచేసుకున్నారు.నూతన తెలంగాణ రాష్ట్రంలో కాళోజీ స్ఫూర్తి కొనసాగే దిశగా వారి జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిందని కేసీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ భాష, సాహిత్యాలలో విశేషంగా కృషి చేసిన వారికి కాళోజీ పురస్కారాన్ని ఏర్పాటు చేసుకొని సాహితీవేత్తలను గౌరవించుకున్నామని అన్నారు. రాష్ట్ర వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజీ పేరు పెట్టుకున్నామని, వరంగల్లో కాళోజీ కళా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళోజీ కవి, ఆలోచనలు అన్నివేళలా ఆదర్శమని పేర్కొన్నారు.

# భారత్‌లో మంకీపాక్స్ అనుమానిత కేసు నమోదు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8:** భారత్‌లో తొలి మంకీపాక్స్ (ఎంపాక్స్) కేసు నమోదైందనే వార్తలు కలకలం రేపుతుంది. ఆ వార్తలపై కేంద్రం స్పందించింది. ఇటీవల విదేశాల నుంచి స్వదేశానికి వచ్చిన ఓ వ్యక్తిలో ఎంపాక్స్ లక్షణాలు ఉన్నాయనే అనుమానంగా ఉందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.ఆ వ్యక్తిని అత్యవసర చికిత్స కోసం ఆస్పత్రిలో చేర్పించినట్లు మంత్రిత్వ శాఖ ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, మంకీ పాక్స్ వైరస్ లక్షణాలు అతనిలో ఉన్నాయా? లేవా అని తెలుసుకునేందుకు రక్త పరీక్షలు చేస్తున్నట్లు పేర్కొంది.ఏర్పాటు చేసిన ప్రోటోకాల్‌లకు అనుగుణంగా సదరు వ్యక్తిపై పరీక్షలు జరుగుతున్నాయని, వైరస్ మూలాలను గుర్తించడానికి, కాంటాక్ట్ ట్రేసింగ్ కొనసాగుతుందని చెప్పింది. ఎంపాక్స్ విషయంలో అనవసర ఆందోళన చెందవద్దని ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించింది.

## దీప్తి జీవాంజికి

# రూ.కోటి నజరానా



## ఎమ్మెల్యేల అనర్హతపై నేడు హైకోర్టు తీర్పు

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 8:** పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్పై తెలంగాణ హైకోర్టు నేడు నిర్ణయం వెల్లడించనుంది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు సహా పలువురిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. దీంతో కోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## బజరంగ్ పునియాకు చంపేస్తామంటూ బెదిరింపులు

**తొలి అక్షరం/ఢిల్లీ, సెప్టెంబర్ 8:** కాంగ్రెస్ నేత, రెజ్లర్ బజరంగ్ పునియాను చంపేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు బెదిరించారు. ఓ ఫారిన్ నంబర్ నుంచి వాట్సాప్లో బెదిరింపు సందేశాలు వచ్చినట్లు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీని వెనుక రాజకీయ కుట్ర ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన వినేశ్ ఫొగట్తో పాటు ఇటీవల కాంగ్రెస్లో చేరిన సంగతి తెలిసిందే. అనంతరం పునియాను ఆలిండియా కిసాన్ కాంగ్రెస్ వర్కింగ్ ఛైర్మన్గా ఆ పార్టీ నియమించింది.

## ఇదేనా పేదల ప్రభుత్వం.. కాంగ్రెస్పై కేటీఆర్ ఫైర్





**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 8:** తెలంగాణలో పేరుకేమో ప్రజా ప్రభుత్వం కూల్చేదేమో నిరుపేదల ఇళ్లు అంటూ తీవ్ర విమర్శలు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.వర్షంలో తడుస్తున్న ?ప్రజల వీడియోను కేటీఆర్ షేర్ చేశారు.కాగా, కేటీఆర్ ట్విట్టర్ వేదికగా..ఇవ్వాళ రేవంత్ సర్కార్ కూల్చిన ఇళ్లలోని నిరుపేదలు వీరుజోరు వానలోకనికరం లేని సర్కారుకర్కశంగా గూడు కూల్చేస్తేదిక్కుతోచక ప్లాస్టిక్ కవర్ల నీడలోతలదాచుకుంటున్న అభాగ్యులు.పేరుకేమో ప్రజా ప్రభుత్వం. కూల్చేదేమో నిరుపేదల ఇళ్లు! అంటూ వీడియో షేర్ చేశారు.

## మళ్లీ రుణమాఫీ రగడ..

(మొదటి పేజీ తరువాయి)

కాపాడటానికా లేక వారి ప్రాణాలు తీయడానికా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకు, చేతలకు పొంతనలేదని హరీష్రావు విమర్శించారు.అయితే హరీష్రావుకు కౌంటర్ ఇచ్చింది కాంగ్రెస్ సర్కార్. రైతులు సంతోషంగా ఉన్నారని హరీష్రావు బాధపడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రుణమాఫీపై సీఎం రేవంత్ మాట నిలబెట్టుకున్నారని.. హరీష్రావు ఓర్వలేక మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రుణమాఫీపై గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే తమ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. తాము కొత్తగా ఎలాంటి నిబంధనలు పెట్టలేదన్నారు. మొత్తం 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి తీరుతామని ఆది శ్రీనివాస్ అన్నారు. రైతులను రెచ్చగొట్టే హరీష్రావు ప్రయత్నాలు ఫలించవని స్పష్టం చేశారు.త్వరలోనే కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తారని బీఆర్ఎస్ నేతలు చెబుతున్న నేపథ్యంలో రుణమాఫీ అంశంపైనే సర్కార్ను గులాబీ నేతలు లక్ష్యంగా చేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## వరద బాధితులకు కురుమ సంఘం ఆధ్వర్యంలో విరాళం

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 8:**వరద బాధితులకు సాయం చేసేందుకు రాష్ట్ర కురుమ సంఘం ముందుకు వచ్చింది. ఈ మేరకు 10 లక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల రాష్ట్రంలో భారీగా ఆస్తినష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా జరిగింది. దీంతో వరద బాధితులకు సాయం చేసేందుకు సీఎం సహాయ నిధికి పలువురు విరాళాలు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అకాల వర్షాల వల్ల తెలంగాణలో వరదలతో సర్వస్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు కురుమ సంఘం ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళం ప్రకటించారు. దీనికి సంబంధించిన రూ.10 లక్షల చెక్కును కురుమ సంఘం తరుపున ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగికి ఎంపీ చామల సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. అలాగే శాసనమండలి సభ్యులు ఎగ్గే మల్లేశంతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు.







# విపత్తులు వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా ప్రజలను ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

నిధులు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయి.కావాల్సినన్ని నిధులు కేంద్రం సమకూరుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రాధికారులు నష్ట సమాచారాన్ని సేకరిస్తున్నారు. పూర్తిస్థాయిలో తీసుకోవడం అయ్యాక ప్రజలకు కావాల్సినవి చేస్తారు.– కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం పని చేస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, సాయం రాష్ట్ర సర్కార్ ఎప్పుడు ఆశిస్తుందన్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ సహాయం చేయకపోవడమే కాకుండా వరదతో బురద రాజకీయాలు చేస్తుందని పొంగులేటి శ్రీనివాస్రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలోని విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి ఆదుకోవాలని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం ఉన్న ప్రభుత్వాలు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు, కానీ ఇలాంటి విపత్తు జరిగినప్పుడు మాత్రం వాటికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దగ్గర సహాయం ఆశిస్తుంది. దానికి కేంద్ర మంత్రులు కానీ, ఎంపీలు కానీ రాష్ట్రానికి వారు సహాయం చేయాలని కోరుతున్నాం. ఇప్పటికి వారు సహాయం చేస్తున్నారు. మనస్ఫూర్తిగా వారికి అభినందనలు. కృతజ్ఞతలు తెలుపుతున్నాను.– పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్ , కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, బీజేపీ కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి నరేందర్ జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బొద్దుపల్లి ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ. మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మాజీ జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మంగీలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంతో బీజేపీకి సంబంధం లేదు : సురవరం

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 8:** తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గది. కానీ, నేడు ఈ చరిత్రకు సంబంధంలేని మతోన్మాద శక్తులు వాస్తవికతను వక్రీకరిస్తూ హిందు, ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తున్నారు. మత చాందసవాదులు కుట్రలను వక్రీకరణను తిప్పికొడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్ని వాస్తవికత చరిత్రను ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి తెలంగాణను లౌకిక ప్రజాస్వామ్యం వైపు నడిపించాలని సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నాలుగు భాషలు ముద్రించి ప్రచురించిన బుక్లెట్ను ఆవిష్కరించారు. అంతకుముందు తెలంగాణ సాయుధ పోరాట సేనాని కామ్రేడ్ రావి నారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రజాపీడకులైన దొరలు, దేశముఖ్ లకు మధ్య జరిగిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ మతం రంగు



అద్దుతున్నారు. తెలంగాణ సాయుధ పోరాట వాస్తవిక గాథ నేటి యువతరానికి తెలియాల్సి ఉంది. వేల ఎకరాల భూములు ఆక్రమణకు గురయ్యాయి. మహిళలపై అఘాయిత్యాలు జరిగేవి మాట వినకపోతే క్రూరమైన శిక్షలు విధించేవారు.ఈ కష్టాల కడలి నుంచి బయటపడాలని ఆలోచిస్తున్న క్రమంలో ఆంధ్రమహాసభ ఉద్యమం ప్రారంభ మైందన్నారు. కమ్యూనిస్టు పార్టీ గ్రామాల్లో ప్రజలను సంఘటితం చేసి, భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని నిర్మించింది. రైతుల పంటలను భూస్వాములు లాక్కుంటున్న తరుణంలో ప్రజలు తిరగబడ్డారు. చేతికి దొరికిన ఆయుధంతో దొరల గూండాలను తరిమి కొట్టారు. అనంతరం 1947 సెప్టెంబర్ 11న కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. ప్రజలు బందూకులు చేతబట్టి దొరలను గడగడలాడించారు. ఇలాంటి మహత్తరమైన సాయుధ పోరాట చరిత్రను అభాసుపాలు చేసి వక్రీకరించడం ద్వారా రాజకీయ లబ్ధిని పొందాలని బీజేపీ చూస్తున్నదని మండిపడ్డారు. బీజేపీ మోసపూరితమైన కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి. సెప్టెంబర్ 11-17 మధ్య తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకుందామన్నారు.

## హైడ్రా పేరిట సీఎం రేవంత్రెడ్డి డ్రామాలు : కొప్పుల ఈశ్వర్

**తొలి అక్షరం/జగిత్యాల, సెప్టెంబర్ 8:** రాష్ట్రంలో హైడ్రా పేరిట సీఎం రేవంత్రెడ్డి డ్రామా చేస్తున్నారని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తరుణంలో అందరి దృష్టిని మళ్లించేందుకు సీఎం రేవంత్రెడ్డి హైడ్రా పేరిట ఇండ్ల కూల్చివేతకు పాల్పడుతున్నారన్నారు.హైడ్రా పేరిట రాజకీయం చేయడం దారుణమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగితే చట్టబద్ధంగా నోటీసులు ఇచ్చి కూల్చివేయాలే తప్పా, ఇష్టారాజ్యంగా నోటీసులు లేకుండానే కూల్చివేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 70 ఏండ్లు పాలన చేసి, చెరువులను సర్వనాశనం చేసిన చరిత్ర, ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ గత పాలకుల వల్లే చెరువులు కబ్జా అయ్యాయని, ఎఫ్టీఎల్, బఫర్ జోన్లనో నిర్మాణాలు చేపట్టారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక, కేసీఆర్ పుణ్యమా..? అని చెరువులు తిరిగి బతికాయన్నారు.బఫర్ జోన్లు, ఎఫ్టీఎల్ల్లో నిర్మాణాలన్నీ కాంగ్రెస్, టీడీపీల పాపమే అన్నారు. ఇప్పుడు హఠాత్తుగా ఇండ్ల నిర్మాణాలను కూల్చివేయడం సరికాదన్నారు. నిరుపేదలు, మధ్య తరగతి కుటుంబీకులకు సంబంధించిన నివాసగృహాలు, అపార్ట్మెంట్లను పరిశీలించి వాటిని రెగ్యులరైజ్ చేసే విషయాన్ని ఆలోచించాలన్నారు. హైడ్రా పై కూల్చివేతలు, కక్షపూరిత చర్యలను సీఎం రేవంత్రెడ్డి విచక్షణకే వదిలివేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విష జ్వరాలు ప్రబలుతుంటే పట్టించుకోకపోవడం దారుణమన్నారు.



## దీప్తి జీవాంజికి రూ.కోటి నజరానా

- పారాలింపిక్స్ కాంస్య విజేత దీప్తి జీవాంజికి
- రూ.కోటి నజరానా, గ్రూప్- 2 ఉద్యోగం
- భారీ నజరానా ప్రకటించిన సిఎం రేవంత్రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 8:** పారిస్ పారాలింపిక్స్-20024లో సత్తాచాటిన యువ అథ్లెట్ దీప్తి జీవాంజికి రాష్ట్ర ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. ఆమెకు రూ.కోటి నగదు, గ్రూప్ -2 ఉద్యోగంతోపాటు వరంగల్లో 500 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీప్తి కోచ్ ఎన్.రమేశ్కు రూ.10 లక్షల ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.పారాలింపిక్స్లో పాల్గొనే క్రీడాకారులకు శిక్షణ, ఇతర ప్రోత్సాహం అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సిఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. యువ అథ్లెట్ దీప్తి జీవాంజి, ఆమె కుటుంబ సభ్యులు, కోచ్, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎంపి బలరాం నాయక్, ఎంఎల్ఏ కెఆర్ నాగరాజు శనివారం సిఎం రేవంత్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పారాలింపిక్స్-20024లో సత్తాచాటిన దీప్తి జీవాంజిని సిఎం రేవంత్రెడ్డి అభినందించారు.వారు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.**ఇదీ జీవాంజి దీప్తి ప్రస్థానం...** అథ్లెట్ జీవాంజి దీప్తి స్వగ్రామం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామం. దీప్తి విజయాల వెనక తల్లిదండ్రులు యాదగిరి, లక్ష్మి కృషి అపారం. వారిది నిరుపేద కుటుంబం. దీప్తికి మానసిక వైకల్యం ఉండటంతో ఆమె తండ్రి తల్లడిల్లారు. కుమార్తెకు ఫిట్స్ వస్తే విలవిలలాడిపోయేవారు. ఒకానొక దశలో దీప్తి క్రీడల్లో రాణించేందుకు వెనకాడవద్దని యాదగిరి తనకు ఉన్న ఎకరం పొలాన్ని అమ్మేందుకు కూడా లెక్కచేయలేదు. ఒకప్పుడు దీప్తి మానసిక స్థితి చూసి ఇరుగుపొరుగు వారు ఆమెను తరచూ అవహేళన చేసేవారట. వాటన్నింటిని లెక్కచేయకుండా మొక్కవోని దీక్షతో ప్రయత్నించి ఏకంగా పారాలింపిక్స్లో పతకం సాధించి తల్లిదండ్రులకు, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. కాగా 400 మీటర్ల టి 20 విభాగం ఫైనల్లో దీప్తి 55.82 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని మూడో స్థానంలో నిలిచి కాంస్య పథకాన్ని ముద్దాడారు. దీప్తి విజయం పట్ల ఆమె తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. దీప్తి జీవాంజి తెలంగాణకు పారాలింపిక్స్లో తొలి పతకాన్ని అందించి రికార్డు సృష్టించారు. దీంతో ఆమెకు ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించారు.



## వరద బాధితులకు సహాయం అందించిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్



తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (వి.సైదులు),సెప్టెంబర్ 8: ఖమ్మంలో వచ్చిన అకాల వర్షాలకు ఎంతో మంది నివాసాన్ని కోల్పో యా రు, ఆకలి బాధతో ఆర్త నాదాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. దీనికి చలించిన నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు ఆదివారం ఖమ్మం రాజీవ్ గృహ కాలనీ లో ఉన్న ఇండ్లు నీట మునిగి భోజనం ఇబ్బంది అవుతున్న 500 మందికి భోజనం,చీరలు,పిల్లలకిబిస్కెట్స్అందించిమానవత్వం చాటుకున్నారు.

## పంట నష్టం సర్వే పకడ్బందీగా చేయాలి

**- మరిపెడ ఏడిఏ విజయ చందర్**



తొలి అక్షర/నర్సింహులపేట,సెప్టెంబర్8:పంట నష్టం సర్వే పకడ్బందీగా నిర్వహించాలని మరిపెడ ఏడిఏ విజయ చందర్ అన్నారు.ఆదివారం మండల కేంద్రములో వ్యవసాయ అధికారులతో కలిసి పంట నష్టం పై సర్వే చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారీ వర్షాలు,వరదలతో రైతుల పంట నష్టంపై సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బురదమయమైన దంతాలపల్లి ఆర్టీసి బస్ స్టేషన్



తొలి అక్షరం/దంతాలపల్లి,సెప్టెంబర్8: దంతాలపల్లి మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ,ఆర్టీసి బస్టాండ్,ప్రయాణికులు లేక వెళ వెల పోతుంది.ఎందుకంటే వర్షాకాలం అవడంతో బస్ స్టాండ్ లో వర్షం రావడం కారణంగా మొత్తం బురద మయంగా మారింది.అందువల్ల బురద అవడంతో బస్సులు కూడా బస్టాండ్ లోకి పోలేని పరిస్థితి నెలకొంది.బురద ఉండడంతో ప్రయాణికులు కూడా లోపలికి వెళ్లకుండా రోడ్డుకు ఇరువైపులా గుంపులు గుంపులుగా నిలబడుతున్నారు.రోడ్డు ప్రక్కన నిలబడుతున్నారు.అధికారులు స్పందించి బస్టాండ్ ఆవరణ మారమ్మతులు చేపించగలరని ప్రయాణికులు, స్థానికులు వేడుకుంటున్నారు.

## వరద భాదితులు నష్టాలను సేకరించాలి

**- అధికారులకు మానుకోట జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

తొలి అక్షరం/మానుకోట,సెప్టెంబర్8: జిల్లాలో భారీ వర్షాలు,వరదల కారణంగా దెబ్బతిన్న గృహ,ఆస్తి, ప్రాణ,పంట,తదితర నష్టం వివరాలను,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాల చేత వరద ప్రభావిత గ్రామాలు, తండాలలో ఇంటింటి సర్వే నిర్వహించారు.సర్వే వివరాలను ఆదివారం సెలవు దినం అయినప్పటికీ విధులు నిర్వహిస్తూ కలెక్టరేట్ పరిపాలన విభాగంలో నమోదు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది.మండలాల ప్రత్యేక అధికారులు గ్రామాల వారీగా వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ,వారికి కావలసిన వసతుల కల్పన వైద్యం,శానిటేషన్, తాగునీరు, విద్యుత్, తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు, వాటి వివరాలు జిల్లా కలెక్టర్ నిత్యం పర్యవేక్షిస్తూ తగు సూచనలు ఆదేశాలు టెలికాన్ఫెన్సులు తీసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పనిచేయాలని కలెక్టర్ అన్నారు.



## గణేష్ ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్ రెడ్డి





తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్8: తిరుమలయపాలెం గ్రామంలో గణేశుని ఉత్సవాల సందర్భంగా ఆదివారం బాబా యూత్ ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ పాల్గొని అక్కడ ఏర్పాటు చేసినటువంటి స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబా యూత్ కమిటీ గ్రామ నాయకులు తాటికొండ కిరణ్,పోట్ల ప్రవీణ్,పర్వతనేని నాగులు,కొల్లిచల్లం వెంకటేశ్వర్లు,సిరిగద్దే ఉపేందర్,షేక్ సైపుద్దీన్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వికసిత భారత్ లక్ష్యంగా మోడీ సుపరిపాలన

**- పార్టీ సభ్యత కార్యక్రమం - బీజేపీ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు**



తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, సెప్టెంబర్8:భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తొర్రూర్ అర్బన్, రూరల్ మండలాల సభ్యత్వ నమోదు కార్యశాల తొర్రూర్ పట్టణంలో స్థానిక తిరుమల గార్డెన్స్ లో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...బీజేపీ పార్టీ ప్రతీ ఆరేళ్ళకోసారి సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపడుతుందని 18కోట్ల మంది సభ్యులతో బీజేపీ ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించింది అని తెలిపారు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీజేపి శ్రేణులు పల్లె పల్లెకు గ్రామ గ్రామానికి ఇంటింటికి తిరిగి ప్రతీ ఒక్కరితో సభ్యత్వ నమోదు చేయించాలని పిలుపునిచ్చారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ఉపయోగపడే విధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రదాని నరేంద్ర మోడీ అనునిత్యం పేదల సంక్షేమం కోసం క్రృషి చేస్తున్నారు.భారత్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ విశ్వ గురువు స్థానంలో నిలిపి ఉంచే విధంగా అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారు.వికసిత భారత్ లక్ష్యం గా నరేంద్ర మోడీ సుపరిపాలన కొనసాగుతోంది.కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జనగాం జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల ధశమంత్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాం మోహన్ రెడ్డి,నాగపురి రాజమౌళి,పాకనాటి దామోదర్ రెడ్డి,కొణతం శ్రీనివాస్,దుబ్బ రాజశేఖర్, శివరాజ్,పూసాల శ్రీమాన్,దొంగరి మహేందర్,రంగు రాములు,కొలుపుల శంకర్,పల్లె కుమార్,బొచ్చు సురేష్,అలిసేరి రవిబాబు,కస్తూరి పులేందర్,రచ్చ కుమార్,పైండ్ల రాజేష్,మంగళపల్లి యాకయ్య,గడల శేఖర్,రాజ్ కుమార్,గట్టు రాంబాబు,విష్ణు,భరత్, నవీన్,గంధం రాజు,ఉపేందర్,సంతోష్,శివ,శ్రీనాథ్, సందీప్,యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## హక్కు చట్టం(2005)పై అవగాహన సదస్సు

**- ఆర్టిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు కరుణాకర్**

తొలి అక్షరం/చెన్నారావుపేట,సెప్టెంబర్8: చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామంలో సమాచార హక్కు రక్షణ చట్టం మండల కమిటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం(2005)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు రక్షణ చట్టం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు కరుణాకర్ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు కరుణాకర్ మాట్లాడుతూ....గ్రామంలోని ప్రజలు ముఖ్యంగా యువత సమాచార హక్కు చట్టం(2005)పై అవగాహన కలిగి ఉండాలని, గ్రామస్థాయి నుండే ఆర్టిఐలు వేస్తూ గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగే కార్య నిర్వహణ పనులను పరిశీలించాలని,తెల్ల కాగితంపై సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్6(1) కింది సమాచారం, సెక్షన్ 2(జె)(%అఅ%) ప్రతి పేజీని ధ్రువికరించి సమాచారం ఇవ్వగలరు అని అన్నారు.రాసిన ఆ అధికారి మీకు సమాచారం ఇవ్వాలని,దరఖాస్తు చేసిన 30 రోజుల్లో సంబంధిత అధికారి మీకు సమాధానం అందించాలని లేదంటే చట్టపరంగా చర్యలు చేపట్టొచ్చని అన్నారు.ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా సమాచారం పొందే హక్కు ఉందని,ఆర్టిఐ వేసే విధానం సంబంధిత సెక్షన్ల యువకులకు తెలిపారు.గ్రామ ఉపాధ్యాయులు పులి దేవేందర్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని,కేవలం పుస్తకాల్లో చదవడం కాదు సమాజంలో జరుగుతున్న విషయాలపట్ల స్పందించాలని, కావాల్సిన సమాచారాన్ని నిర్భయంగా సమాచార హక్కు చట్టం ద్వారా పొందచ్చని, ప్రశ్నించి ముందుకు వెళ్ళినప్పుడే మన సమాజంలో ఉన్న అవినీతిని తగ్గించగలమని పేర్కొన్నారు.సమాచార హక్కు రక్షణ చట్ట చెన్నారావుపేట మండల అధ్యక్షులు కళ్లెపు గణేష్ మాట్లాడుతూ: ప్రతి ఒక్కరికి భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని, సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉంటే ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా మీకు కావాల్సిన సమాచారం నిర్భయంగా పొందచ్చని తెలిపారు.కలామ్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు పరికి మధుకర్ మాట్లాడుతూ..గ్రామంలో సమాచార హక్కు చట్టం ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చని, గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చిన నిధులు, ఖర్చులు అన్నిటిపై సమాచారం పొందచ్చని,సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం మా గ్రామంలో నిర్వహించిన సమాచార హక్కు రక్షణ కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఐ రిపోర్టర్ కళ్లెపు ప్రణీత్, ఉప్పరపల్లి కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి బాష్మియా,మాజీ సర్పంచ్ అందే పార్వతి వెంకటేశ్వర్లు, వట్టే తిరుపతిరెడ్డి,కలామ్స్ అడ్వైజర్ ఉడుగుల రాజు, పప్పు శ్రీ పాల్,ఉడుగుల వెంకటేశ్వర్లు,పెరుమాళ్ళ సాంబరెడ్డి,గుల్లపల్లి స్వామి,మాడుగుల కుమారస్వామి,నవీన్ల సాంబయ్య,రాజేష్,రాజ్ కుమార్, మణిశర్మ,బాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

**- ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యాలు**

**- ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కమిటీ**




తొలి అక్షరం/ పర్వతగిరి, సెప్టెంబర్8:ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఆదివారం పర్వతగిరి మండలంలోని ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం ప్రైవేట్ పాఠశాలలను నడుపుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.అదేవిధంగా తల్లిదండ్రుల దగ్గర నుండి ముక్కుపిండి ఫీజులను వసూలు చేస్తున్న పరిస్థితి కనబడుతున్న విద్యార్థులు ఫీజులు కట్టనిచో విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నటువంటి పరిస్థితి ఉన్నది. అదేవిధంగా పర్వతగిరి మండలంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు వానోస్తే వలవల గాలోస్తే గలగల అన్న చందంగా నిబంధనలను అతిక్రమించి రేకుల షెడ్డులలో నడుపుతున్నారు.వరుసగా కురుస్తున్న వర్షానికి ఎక్కడికక్కడ నీరు నిలిచిన గోడలు తడిచిన రేకులకు విద్యుత్ షాక్ కొట్టిన అయినా సరే మేము పాఠశాలలు నడుపుతామన్న రీతిగా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ కూడా ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్నారు.ఫైర్ సేఫ్టీ లేకుండా విద్యార్థులకు సరిపడా బాత్రూంలు లేకుండా ఆట స్థలం లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులు మోసం చేస్తూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలు నడుపుతున్నారు.బీఈడీ అర్హత లేనటువంటి ఇంటర్మీడియట్ వాళ్లను ఫ్యాకల్టీగా పెట్టి నడుపుతున్నటువంటి పరిస్థితి ఉన్నది.ఇదంతా చూస్తూ కూడా నిమ్మకు నీరెత్తన్నట్టుగా ఎంఈఓ, డీఈవోలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు కుమ్మక్కై వారి పైన చర్యలు తీసుకోనటువంటి వైనం ఉన్నది.కాబట్టి ఇప్పటికైనా అధికారులు మేల్కొని తక్షణమే ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ గర్ల్స్ కన్వీనర్ శ్రీజ,ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు,అక్షయ్, అభిషేక్,ఈశ్వర్,హరీష్,కౌశిక్,సిద్ధార్థ,అభినయ్,శ్రీధర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకుల సమావేశం



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్8: వరంగల్ లో శారద ఫంక్షన్ హాల్ పెద్దమ్మ గడ్డ రోడ్డు ముఖ్యఅతిథి జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్,ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీష్,ప్రసాద్ ల ఆధ్వర్యంలో జిల్లా నాయకుల సమావేశంలో బీసీ–డీ నుండి బీసీ–ఏ కు గత ప్రభుత్వం సంక్షేమ మేనిఫెస్టోలో వచ్చిన హామీ మేరకు ప్రభుత్వంలో 52లక్షల జనాభా ఉన్నప్పటికీ తెలంగాణ ప్రాంతాల్లో అన్ని రంగాల్లో వెనుకకు నెట్టబడ్డాము తెలంగాణ రాష్ట్ర ఉద్యమాల్లో కూడా ముందుండీ పోరాటం చేశాం.నీటిపారుదల సంఘంలో ఇతర వృద్ధుల పైన ఆధారపడి జీవిస్తూ అత్యంత నిరుపేద స్థాయిలో ఉండి నిత్య ఉద్యమ రంగాల్లో కాక రాజకీయంగా కూడా చాలా వెనుకబడి ఉన్నాం భారత రాజకీయ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అసెంబ్లీ ఎన్నికల 2023 అభయస్తం మేనిఫెస్టో దృష్టిలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వాగ్దానం చేసిన విధంగా అమలు చేయాలని సంఘాల్లో అభివృద్ధి చెందాలంటే బీసీ–డీ నుండి బిసి–ఏ కు మార్చాలని లేకుంటే మరో ప్రభంజనాన్ని బలోపేతం చేయడానికి ముదిరాజులు అందరం ఒకే మాటపై ఏకతాటిపై గ్రామాల నుండి బలోపేతం చేయడానికి ఇచ్చిన హామీ మేరకు మచ్చ సొసైటీ లో వేయి కోట్ల 75శాతం సబ్సిడీ ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి వరంగల్ జిల్లా యూత్ కన్వీనర్ కాట కుమారస్వామి, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు హంసభద్రయ్య, నెక్కొండ మండలం అధ్యక్షులు కుంట సారయ్య, ఉపాధ్యక్షులు ముద్ర పోయిన నాగరాజు,సింగం వెంకటేశ్వర్లు,కోల సతీష్,బండారు రవి,గోవర్ధన కృష్ణ, వర లక్ష్మణ్,కుంట సుభాష్,సింగం రాజు,బండారు యాకయ్య,నల్లబెల్లి మండలం నీల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో రైతులకు నష్ట పరిహారం అందించిన కావేరి సీడ్స్

**- పరిహార చెక్కులను అందించిన సీఐ చంద్రమోహన్**

తొలి అక్షరం/చెన్నారవుపేట,సెప్టెంబర్8: చెన్నారవుపేట మండలం కేంద్రంలోని గత కొన్ని రోజుల క్రితం మొక్కజొన్న విత్తనాలు కావేరి సీడ్స్ వారు చెన్నారావుపేట మండలంలో పలు గ్రామాలకు చెందిన రైతులు కొనుగోలు చేసి చెలకలో విత్తారు.కానీ విత్తనాలు సరిగా మొలకెత్తక రైతులు నష్టపోయినారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ఆదివారం రైతులకు ఎకరాకు 55వేల రూపాయల చెక్కులను సిఐ నెక్కండ ఆధ్వర్యంలో అందించారు.ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్,మండల ఉపాధ్యాక్షులు నన్నెబొయిన రమేష్, యాదవ్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు, సుధన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బిళ్ళ ఇంద్రసేన రెడ్డి, ఈర్యా నాయక్,రవి,భద్రు పలు గ్రామాల రైతులు ఉన్నారు.



# రైతులను,కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- వ్యవసాయ అధికారులు కుర్చీలకు పరిమితం
- అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వేయాలి
- సిపిఎం మండల కమిటీ సభ్యులు పరికి మధుకర్ డిమాండ్



**తొలి అక్షరం/చెన్నారావుపేట,సెప్టెంబర్8:** అకాల వర్షాల కారణంగా పంటను,పంట దిగుబడి నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు)సిపిఎం మండల కమిటీ సభ్యులు పరికి మధుకర్ అన్నారు.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి,కాల్ నాయక్ తండా గ్రామాలలో పత్తి,మిర్చి పంటలను వారు పరిశీలించారు అనంతరం సిపిఎం మండల కమిటీ సభ్యులు పరికి మధుకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వాతావరణం లో వచ్చిన మార్పుల వల్ల అకాల వర్షాలు కురుస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వారు అన్నారు, ఒక ఎకరానికి 10 నుండి 20 కింటెన్ల పత్తి పండితుందని ఆశ భావంతో ఉన్నటువంటి రైతు కళ్ళల్లో అకాల వర్షం కన్నీరు మిలిచిందని ఆయన అన్నారు.వరుసగా వర్షాలు పడడంతో పత్తి కాయలు మురుగుతున్నాయని, నీరు నిలిచి పత్తి ఎర్రబడి చెట్లు చనిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారని వారు అన్నారు.మిర్చి రైతులు నారు నాటినప్పటి నుండి వర్షాలు పడటంతో మొక్క ఎర్రబడి చచ్చిపోతుందని ఆవేదన చెందుతున్నారు.వ్యవసాయ అధికారులు,ప్రభుత్వ యంత్రాంగం కుర్చీలకు పరిమితం కాకుండా గ్రామాలలో పంట సర్వే నిర్వహించి రైతులకు ఎంత మేరకు నష్టం జరిగిందో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులను, కౌలురైతులను ఆదుకోవాలని ఆయన వారికి సూచించారు.ఇప్పటికే రైతుకు,కౌలు రైతుకు ఎకరానికి 30 నుండి 50వేల వరకు పెట్టుబడి వచ్చిందని ఆయన అన్నారు.కనీసం ఎకరానికి 10 నుండి 20 వేల వరకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వానికి సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్టుగా కౌలు రైతులకు గుర్తించి వారికి పంట రుణాలు కూడా అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.తక్షణమే అధికారులు పంట నష్టం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేనియెడల రైతులను,కౌలు రైతులను ఏకం చేసి ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు,కౌలు రైతులు పప్పు వెంకన్న,గుగులోతు లక్ష్మణ్,సమ్మిలు పప్పు శ్రీ పాల్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువ యూత్ ఆధ్వర్యంలో భారీ గణనాధుడు 21 కిలోల లడ్డు



**తొలి అక్షరం/చెన్నారావుపేట,సెప్టెంబర్8:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని లింగగిరి గ్రామంలో యువ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు.లింగగిరి గ్రామంలో మునుపెన్నాడు లేని విధంగా అంగరంగ వైభవంగా శ్రీ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయినాయి.యువ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 21వ గణపతి నవరాత్రుల ఉత్సవాలో భాగంగా విగ్రహ ధాత కొడారి రాజు-మౌనిక దంపతులు అతి పెద్ద వినాయక విగ్రహం ప్రతిష్ఠించారు.యూత్ కమిటీ వారు అతిపెద్ద 21కిలోల లడ్డు స్వామి వారికి ప్రసాదంగా అందించారు.ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్న అధ్యక్షులు తాడెం వినయ్ గౌరవ అధ్యక్షులు రాకం వేణు,సాదబోయిన రాజు,కుక్కల అనిల్,ఉపాధ్యక్షులు రాకం విక్రమ్,ప్రధాన కార్యదర్శి కర్కాల అఖిల్,సహాయ కార్యదర్శి సాదబోయిన హరీష్, కోశాధికారి కుక్కల సాయి,గేమ్స్ సెక్రటరీ మెదబోయిన శేషి,కమిటీ సభ్యులు రాకం ప్రశాంతులు,తాడెం కార్తీక్,సాదబోయిన శ్రీకాంత్, ప్రశాంత్,రాకం రాకేష్,లోకేష్,నాగరాజు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాకాసి తండా వరద బాధితులను కేంద్ర,రాష్ట్ర ఆదుకోవాలి

- మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకనపల్లి వెంకటేశ్వరరావు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్8:** ఆగస్టు 30న కురిసిన అతి భారీ వర్షాలకు తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా గ్రామం కొట్టుకుపోయిన దాని అలాంటి రాకసి తండను తక్షణమే ఆదుకోవాలని మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకనపల్లి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు.బొగ్గు,గనుల శాఖ కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి లకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ బృందం రాకాసి తండా వచ్చిన మంత్రులకు వినతి పత్రం అందజేశారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం అజ్మీర తండా గ్రామపంచాయతీ శివారు రాకాసి తండా ఆగస్టు 30న వచ్చిన అకాల వర్షం వల్ల వచ్చిన వరదలకు తండా మొత్తం ఇల్లు,పశువులు,మేకలు,గొర్రెలు ఇళ్ళల్లో ఉన్న ధన ధాన్యం సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులుగా మిగిలినారు.వ్యవసాయ భూములు మొత్తం భూమి కొతకు గురై అన్ని రకాల పంటలు కోల్పోయినారు. కావున ఈ కింది డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వెంకటేశ్వరరావు అన్నారు.పంట నష్టపోయిన రైతులకు ఆహార పంటలకు 25వేలు వాణిద్య పంటలకు ఎకరానికి 50వేలు చొప్పున పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలి.రాకాసి తండా ప్రజల కోరిక మేరకు పిండిప్రోలు లేదా తిప్పారెడ్డిగూడెం రెవెన్యూ గ్రామాల్లో కుటుంబానికి ఒక్కంటికి రెండు కుంటల ఇళ్ల స్థలం చూపించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఇల్లు చేపట్టాలి.ఆకేరు నదిపై నిర్మించిన సీతారాం ప్రాజెక్టు (నీళ్ల తోటి) తక్షణమే తొలగించాలి.2016 గత ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారాం ప్రాజెక్టు రోళ్ళపాడు బయ్యారం మీదుగా పైనుండి శ్రీరామసాగర్ కాలువ డిపిఎం 60 కెనాల్ అనుసంధానం తానంచర్ల కి లింకు కలపాలి పాత డిజైన్ కొనసాగించాలి. పునరావసం కల్పించే వరకు ప్రభుత్వమే బాధ్యత వహించి అన్నీ ఏర్పాట్లు కల్పించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య,జిల్లా నాయకులు రేపాకుల శివలింగం,మల్లీది నాగేశ్వరరావు,కమ్మ కోమటి నాగేశ్వరరావు,తిమ్మిడి హనుమంతరావు, మారుతి మల్లయ్య,పోలే పొంగు ఉప్పలయ్య,అశోక్ తదితరులు ఉన్నారు.



# మరిపెడ రామాలయంలో ఆర్యవైశ్య సంఘంవారి గణేష్ ఉత్సవాలు

- మచ్చ వెంకటనర్సయ్య ఆద్వర్యంలో అన్నప్రసాద వితరణ



**తొలి అక్షరం/ మానుకోట, సెప్టెంబర్8:** మానుకోట జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోనీ ఆర్యవైశ్య సంఘం వారి ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.ఆదివారం మచ్చ వెంకటనర్సయ్య ఆద్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మచ్చ వెంకటనర్సయ్య మాట్లాడుతూ... విఘ్నాలను తొలగించే విఘ్న నాయకులను కొలిస్తే విఘ్నాలు తొలగి ఐశ్వర్యం ప్రాప్తిస్తుందని,సకల సౌఖ్యాలను అందించే గణేష్ మహారాజుని ప్రతి ఒక్కరూ పూజించాలని అలాగే నవ రాత్రులు(9 రోజులు)భక్తితో పార్వతి దేవి ప్రియ పుత్రులు గణేష్ మహారాజ్ పూజ చేసిన వారికి సకల సంపదలను కలుగా చేస్తారని అన్నారు.పూజలో పాల్గొని భక్తులందరి కోరికలు నెరవేర్చాలని,అలాగే అకాల వర్షాలతో జరుగుతున్న విపత్తులను ఆపి భక్తులను కాపాడాలని కోరుకున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు,భక్తులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం

- పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్



**తొలి అక్షరం/మానుకోట,సెప్టెంబర్8:** మానుకోట జిల్లా వ్యాప్తంగా ఇటివల కురుస్తున్న భారీ వర్షాల వలన ఆకెరువాగు ఉప్పొంగి పలు గ్రామాలకు తీవ్ర నష్టం వాటిల్లింది,వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలం చెందిందని,ముఖ్యమంత్రి హడావుడిగా ఎవరికి సమాచారం అందించకుండా వచ్చి వరద బాధితులకు పది వేలు నష్టపరిహారం అని హామీ ఇచ్చి వెళ్లడమే గాని వారం అయిన ఇంతవరకు దాన్ని అమలు చేసిన పాపాన పోలేదని,పలు గ్రామాలలో తాగడానికి నీళ్లు కూడా వచ్చే పరిస్థితి లేదని,కట్టుకునే బట్టలు గాని తినే తిండికి సంబంధించిన వస్తువులు గాని అన్ని కొట్టుకుపోయాయని సీతరాంనాయక్ తండా, మోద్దులగడ్డ తండా,దుబ్బగడ్డ తండాల్లో నేను వెళ్లి చూసిన వాటిల్లో గూగులోత్ ప్రసాద్ ఇల్లు వర్షానికి కొట్టుకుపోగా వారు రేకులేసుకుంటాను అంటే నేను తక్షణసాయంగా 5వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని,మాకు చేతనైనటువంటి సహాయం మేము చేసినాము ఇవాళ మాజీ మంత్రి,సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపించారు దాదాపు 50 కింటాల బియ్యం 500 కుటుంబాలకు సరిపడా నిత్యవసర వస్తువులు పంపించారు హరీష్ రావుకి 500 కుటుంబాల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అలాగే వర్షాలు చూస్తే ఇంకా పెరిగుతున్నాయి ఇంకా బాధితులు పెరిగే అవకాశం ఉంటే వారికి కూడా సహాయం చేయడానికి ప్రయత్నిస్తాం బి ఆర్ ఎస్ పార్టీ తరఫున సాయం చేస్తామని,అకాల వర్షం వలన 1000 కోట్ల వరకు నష్టం జరిగిందని ఈ ప్రాంతంలో గతంలో మేము తీసుకొచ్చిన 300 కోట్ల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులను క్యాన్సిల్ చేశారని,ఈ ప్రాంతంలో ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు,ఎంపీ కి జిల్లాలో జరిగే వర్షాభావ పరిస్థితి మీద అవగాహన లేకుండా పోయిందని, ఇప్పటికైనా ఎమ్మెల్యేలు ఎంపీలు ఈ ప్రాంతాల్లో తిరిగి నష్టాన్ని అంచనా వేసి రహదారులు తాగునీరు అందించే విధంగా వీటన్నిటికీ ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుతున్నామని,గతంలో మేము మంత్రిగా ఉన్నప్పుడు ములుగులో వరదల వలన నష్టపోయిన గిరిజనులకు ఇంటికి 25వేల రూ చొప్పున బాధితులకు సహాయం చేయడం జరిగిందని,మరి మీరెందుకు(ఇప్పుడు ఉన్న ప్రభుత్వం)సహాయ కార్యక్రమాలు ఎందుకు చేయట్లేదని,రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలన్ని మర్చిపోయారు అన్నారు.రైతు రుణమాఫీలో ద్రోహం,4వేల పించన్లో ద్రోహం జరిగిందని రైతుబంధుకు ద్రోహం జరిగిందని,వరద భాదితులకు సహాయం కూడా మర్చిపోయారని,ప్రకృతి విలయతాండవం చేస్తుంటే పట్టించుకోకపోవడం సైరైంది కాదని,పేదలకు సహాయం చేయాలి అనే ఆలోచన కూడా మీకు ఎందుకు రావట్లేదని అన్నారు.ములుగులో 50వేల చెట్లు పడిపోతే ఎవరో చూసి చెప్తేగాని వార్తల్లో చూసి తెలుసుకునే దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని,కనీసం వాతావరణం పరిస్థితులు తెలియలేని సోయలేని మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వాన్ని మనం ఇప్పుడు చూస్తున్నాం,మరి ఇలాంటి వాళ్లకు రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని,గెలిపించుకున్న ప్రజలకు ప్రభుత్వాలు జవాబుదారిగా ఉండాలని,ప్రజలు గెలిపించుకున్న పాపానికి మీరు ప్రజల్లో ఉండండి ప్రజల అవసరాలు తీర్చే విధంగా పని చేయండి పంట నష్టపోయిన వారిని ఇల్లు నష్టపోయిన వారికి పేద ప్రజలను ఆదుకోవాలని మేము కోరుతున్నాం వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపించిన హరీష్ అన్నకి మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము,జిల్లా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కూడా వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చిన మాజీ మంత్రి,ఎమ్మెల్సీ శ్రీమతి సత్యవతి రాథోడ్.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు-మాజీ ఎంపీ మాలోత్ కవిత,మాజీ ఎమ్మెల్యేలు డియస్ రెడ్యానాయక్,మానుకోట మాజీ ఎమ్మెల్యే బాణోత్ శంకర్ నాయక్,జిల్లా లైబ్రరీ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు,మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న,మాజీ ఓ డీ సీ ఎం ఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి,భరత్ చందర్ రెడ్డి,మర్నేని రఘు,మన్న్య ప్యాట్నీ,మహబూబ్ పాషా,బొమ్మకంటి వెంకట్ గౌడ్,బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జోరు వానలోను పంటల పరిశీలన: ఏఈఓ బాబు

**తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్8:** నర్సింహులపేట మండలం పడమటి గూడెం గ్రామంలో ఆదివారం ఉదయం గంటలకు వానకు సైతం లెక్కచేయకుండా, ప్రభుత్వ సెలవు దినమైనప్పటికీ



నర్సింహులపేట క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బాబు రైతుల పంట నష్టం గురించి వివరాలు సేకరించడానికి పడమటి గూడెం గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుండ్ల చెరువు తెగి రైతులకు ఆకస్మిక నష్టం ఏర్పడడంతో వాగులు వంకలు దాటుకుంటూ గుట్ట సైతం ఎక్కుతూ రైతులను కలిసి పంట నష్టపరిహారం వివరాలను సేకరించడం జరిగింది. అదేవిధంగా నర్సింహులపేట గ్రామంలో కూడా రైతులను కలిసి వివరాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సెవెన్ హైట్ అపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్8:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాకాసి తండా గ్రామం పూర్తిగా వరద ఉధృతిలో సర్వం కోల్పోయి నిరాశ్యులైన గ్రామస్తులకు ఖమ్మం నగరంలోని శ్రీ శ్రీ సర్కిల్ సెవెన్ హైట్స్ అపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏలూరు ఆనందరావు దొడ్డ నర్సింగరావు ఎల్లంకి నవీన్,గుర్రం రాము, మందవడపు తిరుమలరావు వివిధ వ్యాపారస్తుల సమైక్యంగా రాకాసి తండా వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరి ఆనందరావు మాట్లాడుతూ... ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాకాసి తండా గ్రామ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని తెలుసుకున్న సెవెన్ హిట్స్ అపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో 72 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం ఎంతో సంతోషదాయకమని అన్నారు.ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ఆ గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరి ఆనందరావు,దొడ్డ నరసింగరావు,ఎల్లంకి నవీన్, గుర్రం రాము, మందవడపు తిరుమలరావులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి రావుపూలే బాలికల గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

- ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ - ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవటంతో ఆగ్రహం



**తొలి అక్షరం/మానుకోట,సెప్టెంబర్8:** ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రు నాయక్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎడతెరిపి లేని వర్షాల కారణంగా గురుకులంలో విద్యార్థుల స్థితిగతులను గురించి ఆరా తీసేందుకు గురుకులం సందర్శించారు.ఆ సమయంలో ప్రిన్సిపాల్ గురుకులంలో అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాల పరిసరాలను,తరగతి గదులు,విశ్రాంతి గదులను పరిశీలించారు.భోజన మెనూ గురించి ఆరా తీశారు.విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు విన్నారు.వర్షాలు తగ్గుముఖం పట్టక మరో మారు వస్తానని,విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందించేలా చూసుకుంటామని అన్నారు.

# పాపం..పసివాడు

- అంశంపై స్పందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్

**తొలి అక్షరం/కురవి,సెప్టెంబర్8:** కురవి మండల కేంద్రానికి చెందిన పసివాడు తరుణ్ అంశంలో పోలీస్ శాఖ ప్రత్యేకశ్రద్ద తీసుకుంటుందని ఆ కుటుంబానికి కావాల్సిన సహాయం చేస్తుందని హామీ. **పాపం.. పసివాడు:** ఇరవై రోజుల క్రితం తండ్రి కి తలకొరవి పెట్టాడు. ఆదివారం నానమ్మకు తానే తలకొరవి పెట్టి అంత్యక్రియలు పూర్తిచేసాడు.మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రంలో విషాదసంఘటన తల్లడిల్లిపోయిన పసివాడు తరుణ్.ఇరవై రోజుల క్రితం అనారోగ్యంతో తరుణ్ తండ్రి గుడిమల్ల భద్రయ్య అనారోగ్యంతో మరణించాడు.ఉక్కిరిబిక్కిరి చేస్తున్న పేదరికం ఒకపక్క పోషించాల్సిన తండ్రి శవంగా మరోపక్క పాపం.. ఆ..పసివాడు తల్లడిల్లిపోయాడు.స్థానికుల సహకారంతో తానే తలకొరవి పెట్టి తండ్రి అంత్యక్రియలు పూర్తి చేసాడు.తన ఒక్కకొడుకు అనారోగ్యంతో మరణించడంతో తరుణ్ నానమ్మ గుడిమల్ల మల్లమ్మ గుండెలుపగేలాల ఏడ్చి..ఏడ్చి ఈరోజు తానుకూడా తనవు చాలించింది.ఇరవై రోజుల వ్యవధిలోనే తండ్రి, నానమ్మ మరణించడంతో తరుణ్ కుటుంబపరిస్థితి మరింత దయనీయ పరిస్థితిలోకి జారిపోయింది.నాన్న లేకపోవడంతో నానమ్మకు కూడా చిన్నారి తరుణ్ తలకొరవి పెట్టాల్సి వచ్చింది.ఈ విషాదసంఘటన స్థానికులను కంటతడిపెట్టించింది.



# ఘనంగా ఎస్ జి సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవం








తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్8: తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఖమ్మం వరంగల్ హైవే అమ్మ హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ జి సూపర్ మార్కెట్ ను ఆదివారం దాట్ల గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్ విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ... ఎస్ జి సూపర్ మార్కెట్ యాజమాన్యం టేకు సమ్మయకి శుభాకాంక్షలు తెలిపారు.తొర్రూర్ డివిజన్ ప్రజలకు కావాల్సిన నిత్యావసర సరుకులు ఈ షాపులో లభిస్తాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎస్ జి సూపర్ మార్కెట్ అధినేతకి ఈ ఆలోచన రావడం చాలా సంతోషమని అన్నారు.ఈ సూపర్ మార్కెట్ ద్వారా టేకు సమ్మయ ఉన్నతస్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ బేడ బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షుడు అల్లం అర్జున్ రాజు, తెలంగాణ స్టేట్ ప్రచార కన్వీనర్ తుర్పాటి పున్న వెంకన్న, కిన్నెర పాండు,ఆల్ ఇండియా బేడ(బుడగ)జంగం జనరల్ సెక్రటరీ తుర్పాటి పాండు,పెద్దమనుషులు, సిరిపాటి లచ్చుణ,నర్కుటి పర్ష, రేబెల్లి లింగమల్లు,చార్ల కృష్ణ, టేకు వీరస్వామి, గంధం గోపాల్, నేషనల్ బేడ బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య తొర్రూర్ డివిజన్ యూత్ కన్వీనర్ నర్కుటి అబ్బస్వామి, కమిటీ నెంబర్ కిన్నెర జీవసమ్మయ్య, అల్లం శ్యామ్,జీవన్, రేబెల్లి సాంబశివ,రేబెల్లి సాయి,కొండపల్లి జీవరెడ్డి,సిరిగిరి శివ,తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ పస్తం సాంబ, తదితరులు పాల్గొన్నారు.

# రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరికలు



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), సెప్టెంబర్8:నెక్కొండ మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు నాయిని అశోక్ అధ్యక్షతన సూరిపెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి,పిఏ సిఎస్ డైరెక్టర్ శల్వది యశోద,బిఆర్ఎస్ నాయకులు శల్వాది ఎల్లయ్య,పార్టీ సీనియర్ నాయకులు శల్వాది కొమురయ్య,పార్టీ యూత్ నాయకు లు పబ్బతి ప్రవీణ్,మంజుల ఉపస్వామి,పిట్టల సురేష్,సొల్లేటి వెంకన్న,గొలుసులనరసయ్య,కోలామహేష్ ,గోవింద్ కట్టయ్య,ఎన్నం నిఖిల్,విజయ్ కుమార్,యశ్వంత్ తదితరులకు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగంసాగర్,జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు సురేష్, కనపర్తి సతీష్ రావు,పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరు లక్ష్మీనారాయణ,మోహన్ రెడ్డి,శ్రీరంగం శ్రీనివాస్,దామరచర్ల రామారావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## డే స్టినీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ




తొలి అక్షరం/ తిరుమలాయపాలెం, సెప్టెంబర్8: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాకాసి తండా గ్రామం పూర్తిగా వరద ఉధృతిలో సర్వం కోల్పోయి నిరాశ్యులైన గ్రామస్తులకు డే స్టనీ వ్యవస్థాపకులు కిషన్ లాల్ రాజ్ పుత్ సోనో రాజ్ పుత్ ఆధ్వర్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నిత్యవసర సరుకుల కిట్టును అందజేశారు.ఈ సందర్భంగా డేస్టి నీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కిషన్ లాల్ రాజ్ పుత్ సోనో రాజ్ పుత్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాకాసి తండా గ్రామ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని తెలుసుకున్న డే స్టినీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కిషన్ లాల్ రాజ్ పుత్ వారి ఆధ్వర్యంలో రాకాసి తండాలో 49 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం ఎంతో సంతోషదాయకమని అన్నారు.ఇంకా ఆ తండా వారికి దుస్తులు నిత్యవసర సరుకులు అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి వి.రామకృష్ణ, ఎంపీడీవో సిలార్ సాహెబ్,ఎంపీఓ సూర్యనారాయణ, లక్ష్మణ్ నాయక్ నవీన్ నాయక్ తరుణ్ ఆర్ఐ వీరయ్య, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణరావు,జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# కావేరి సీడ్స్ తో నష్టపోయిన రైతులకు నష్ట పరిహారాన్ని అందేలా కృషి చేసిన సీఐ

**- సిఐ ధన్యవాదాలు తెలిపిన కంది కృష్ణ చైతన్య రెడ్డి**



తొలి అక్షరం/చెన్నారావుపేట,సెప్టెంబర్8: కావేరిసీడ్స్ ప్రైవేట్ సంస్థనీ నమ్ముకొని చెన్నరావుపేట మండలానికి చెందిన రైతులు అందరూ కావేరిసీడ్స్ కంపెనీ మీద నమ్మకంతో విత్తనాలు కొనుగోలు చేసి పొలాలలో విత్తనం జరిగింది తద్వారా విత్తనాలు సరైన దిగుబడి రాకపోవడంతో రైతులు నష్టాన్ని చవి చూడవలసి వచ్చినది తద్వారా రైతులు అందరూ కలిసి చెన్నరావుపేట మండల ఎస్సైకి జరిగిన నష్టం గురించి వివరించి చెప్పగావారు చొరువ తీసుకొని నెక్కొండ సీఐ చంద్ర మోహన్ కి విన్నవించి వారి యొక్క బాధని విని కావేరి సీడ్స్ ప్రైవేటు సంస్థ పైన నష్టపరిహార కేసును చేపట్టడం జరిగింది.అదేవిధంగా చెన్నరావుపేట రైతులకు సహాయం చేసి పరిహార చెక్కులను అందించే వరకు వెన్నంటి ఉన్న సిఐ చంద్రమోహన్ కి ఎస్సై కి రైతుల అందరి తరపున కంది కృష్ణా చైతన్య రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదా లు తెలియజేశారు.

# ఒక్క ముసురికే పోసిన రోడ్డు ధ్వంసం

- ఇటీవల రోడ్డు మరమ్మతులు చేసిన కాంగ్రెస్ నాయకులు
- మరమ్మతులు చేశాక సందర్శించిన ఎమ్మెల్యే
- ప్రజాపాలన అంటే ఇదేనా? అని చర్చించుకుంటున్న ప్రజలు



తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్8: ఒక్క ముసురు వానకే రోడ్డు ధ్వంసమైన ఘటన నర్సింహులపేట మండలం లోని బక్కతండ వెళ్లే దారిలో ఆదివారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే ...గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలకు వరద తాకిడికి తట్టుకోలేక బక్క



తండా రోడ్డు కొట్టుకపోగా బక్క తండా నుండి జయపురం వెళ్లే రోడ్డు మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ధ్వంసమైన రోడ్డును ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ సహకారంతో మండల కాంగ్రెస్ నాయకులు రోడ్డును చదును చేశారు. చదును చేసిన రోడ్డును ఇటీవల ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ సందర్శించారు. ఎమ్మెల్యే సందర్శించిన మరుసటిరోజే మండలంలో వర్షం కురిసి పోసిన మట్టి నాణ్యతా లోపంతో చిన్న పాటి వర్షానికే కొట్టుకపోయి మళ్లీ రోడ్డు ధ్వంసమైంది. దీంతో బక్కత ండకు వెళ్లే మార్గంలో కుంటకట్ట తెగి బక్కతండ, బండమీది తండ, పోట్యాతండ, వంకాయతండ నాలుగు తండావాసులకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రస్తుతం వర్షాకాల సీజనల్ లో వివిధ రకాల వ్యాధులు, జ్వరాలతో తండావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజులైనా “సంబంధిత అధికారులు ఫోటోలకే ఫోజులిచ్చారే.? తప్ప మరమ్మతులు చేపట్టలేదని,గర్భిణీ స్త్రీలు, వృద్ధులకు అనుకొని సంఘటన జరిగితే హాస్పిటల్ కి ఎలా తీసుకెళ్లాలని తండావాసులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ముసురు వానకే రోడ్డు ధ్వంసం అవడంపై ప్రజలు నానా రకాలుగా చివాట్లు పెడుతున్నారు. కాంగ్రెస్‌లో “ప్రజాపాలన అంటే ఇదేనా.? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని తండావాసులు కోరుతున్నారు.

# వరద బాధితులకు అండగా వైఎస్సార్ ట్రస్ట్: ఏనుగు సుదర్శన్ రెడ్డి

తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్8: ఖమ్మం జిల్లాలోని మున్నేరు వాగు ప్రకోపానికి సర్వం కోల్పోయిన నిరాశయులకు తన వంతు సహాయంగా గతంలో అనేక విపత్తుల సమయంలో స్పందించి ఆదుకున్న ఏనుగు సుదర్శన్ రెడ్డి తన వైఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది.అదే సమయంలో తిరుమలాయ పాలెం తహసీల్దార్,ఎంపీఓ ఎంపిడివోలతో కలిసి సీతారామ ప్రాజెక్టు ముంపుకు గురై పెద్ద ఎత్తున నివాసాలు,పశువులతో సహా అన్ని రకాల నష్టపోయిన రాకాసి తండా గ్రామాన్ని సందర్శించి వ్యక్తులుగా తమ లాంటి వారు చేసే సహాయం వారి ప్రస్తుత జీవనానికి తోడ్పడుతుంది వారి జీవన గమనం మునుపటి వలె సాగించాలి అంటే ప్రభుత్వం మాత్రమే వారి నష్టానికి తగు విధంగా పరిష్కారం చూపగలదు అని కావున రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి విషయంలో బాధితులకు పూర్తి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా కర్ణాకర్, సత్యనారాయణ రెడ్డి,వంశీ, మైపాల్ రెడ్డి, మల్లేష్,రాజశేఖర్ రెడ్డి,అశోక్ గౌడ్,భాను యాదవ్, మహేష్,ప్రేమ్చంద్ గౌడ్,మహేష్,అరుణ్, లక్ష్మణ్, మనీష్ రెడ్డి,సరయు రెడ్డి,జాస్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



తొలి అక్షర/నర్సింహులపేట,సెప్టెంబర్8: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏఎన్ఎం శారద తెలిపారు. ఆదివారం మండలంలోని పడమటిగూడెం గ్రామంలో గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఉమా,రమా, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీరోలు గ్రామంలో షేక్ దస్తగిరి స్లాబ్ ఇల్లు శిథిల వ్యవస్థలో ఉన్నది

**- వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి కన్నీటి పర్యంతం అవుతున్నారు**



తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్8: ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన షేక్ దస్తగిరి నిరుపేద కుటుంబం. వృద్ధ దంపతులు నాలుగు రోజుల సంధి కురుస్తున్న భారీ వర్షాల కారణం వలన స్లాబ్ ఇల్లు పెచ్చులు ఊడి కూలటానికిసిద్ధంగా ఉన్నది ఇట్టి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. అలాగే నాలుగు రోజుల నుండి జ్వరాలతో ఇంట్లోనే ఉంటూ బిక్కుబిక్కుమంటూ వృద్ధ దంపతులు జీవనం గడుపుతున్నారు.

# బీరోలు బంధం పల్లి గ్రామం మధ్య బంధం వద్ద వరద ఉధృతికి రోడ్డు తెగిపోయిన సంఘటన




తొలి అక్షరం/తిరుమలాయపాలెం,సెప్టెంబర్8: తిరుమలాయ పాలెం మండలం బీరోలు బంధం పల్లి గ్రామాల మధ్య బంధం వద్దగతంలో పెద్ద చెరువు తెగిపోవడం ద్వారా రోడ్డు తెగిపోవడం ద్వారా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.అయితే గత రెండు మూడు రోజుల నుండి టిప్పర్ల ద్వారా రాళ్లను తోలి తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేసినప్పటికీ శనివారం రాత్రి కురిసిన వానల వల్ల మరలా రోడ్డు తెగిపోవడం జరిగింది దీని ద్వారా బచ్చోడు జూపెడ కాకరకాయ సోలిపురం పైనంపల్లి రాజారం గ్రామాలకు ప్రయాణాలు చేయటానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బంధం పల్లి వద్ద బిర్జ్ నిర్మాణం చేయాలని బంధం పల్లి బీరోలు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

తొలి అక్షరం/చిట్యాల, సెప్టెంబర్ 8: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం, జూకాల్ గ్రామంలోని ఫంక్షన్ హాల్ నందు జరిగిన చిట్యాల మండల వాస్తవ్యులు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తాటిపల్లి శ్రీనివాస్ సంగీత గార్ల కుమారుడు చి.ఎం కౌశిక్ మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని చిన్నారి కౌశిక్ నీ ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి వారి వెంట మండల మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్,మండల యూత్ అధ్యక్షుడు నవీన్,పాక్స్ చైర్మన్ క్రాంతి కుమార్ రెడ్డి,మాజీ సర్పంచ్లు మహేందర్, మండల నాయకులు అల్లం రవీందర్, స్వామి,పిట్ట సురేష్, గుర్రం మహేందర్, బైరం భద్రయ్య బుర్ర నర్సయ్య పెరుమాండ్ల రవీందర్, రమణాచారి, పక్రుద్దీన్,రాజేందర్, శ్రీదేవి రాకేష్ శ్రీను నరేష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ ఇంటికి వరద సాయం

**- బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటిది - క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి - తీర్థాల గ్రామంలో బాధిత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ**






తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్8: పాలేరు నియోజకవర్గంలో వరద ముంపునకు గురైన ప్రతి ఇంటికీ వరదసాయం అందిస్తామని, బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఇస్తున్న నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో దయాకర్ రెడ్డి ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ.. .అల్పపీడనం కారణంగా విస్తారంగా వర్షాలు పడటంతో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలు మున్నేరు ముంపునకు గురయ్యాయన్నారు. నష్టపోయిన ప్రతీ కుటుంబానికి రెండు మూడు రోజుల్లో ఆసరా అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సాయంతో పాటు మంత్రి పొంగులేటి సాయం కూడా బాధిత కుటుంబాలకు అందుతుందని హామీ ఇచ్చారు. అనంతరం తీర్థాల కూడలి సమీపంలోని మున్నేరు వరద ఉధృతి తీరు పరిశీలించారు. క్రమక్రమంగా ఉధృతి తగ్గుతుందని ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.ఖమ్మం రూరల్ ఇన్ స్పెక్టర్ ముస్కా రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, బోడా వెంకన్న,కృష్ణయ్య, మంజ్యా,సేవియా, భద్రయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మీలాద్ రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్8: హనుమకొండలోని హజ్రత్ అబ్దుల్ నబిషా సాహెబ్ దర్గాలో తలసేమియా,క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం ఏర్పాటుచేసిన మీలాద్ రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య.ప్రతి సంవత్సరం దర్గాలో రక్తధాన శిబిర నిర్వహించే నిర్వహకులను ఎమ్మెల్యే అభినందించారు. అన్నిధానాల్లో రక్తదానం చాలా గొప్పదని, అత్యవసర సమయాల్లో ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు. మహానగరంలో ఉన్న ప్రధాన ప్రభుత్వ దావఖానాలకు మరియు రక్తదాన కేంద్రాల్లో పొందుపరచడం వలన అందరికీ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం ప్రపంచ ఫిజియోథెరపిస్ట్ డే సందర్భంగా నాయిం నగర్ వాగ్దేవి కాలేజ్ నిర్వహించిన వేడుకలో పాల్గొన్నారు.ఫిజియోథెరపి వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**- మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్**

తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్8: డోర్నకల్ మరిపెడ మండలం, బాల్నే ధర్మారం గ్రామంలో ఇటివలే కురిసిన భారీ వర్షాలకు గాను ఆకేరువాగు పొంగి వరదలకు తీవ్రంగా నష్టపోయిన దాదాపు 50 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, సరుకులు పంపిణీ చేసిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంట కుడితి మహేందర్ రెడ్డి వెంకన్న రాంబాబు రవీందర్ గ్రామ మాజీ సర్పంచ్ దార ఆనంద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ నియామకం



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),సెప్టెంబర్8: వరంగల్ జిల్లా కు చెందిన శ్రీనివాస్ ఎలికట్టె నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్ నియామక పత్రాన్ని అంద చేసారు. సమావేశంలో భాగంగా జిల్లా అధ్యక్షులు సునిల్ కుమార్ మాట్లాడుతూ,గత 15 ఏళ్లుగా విద్యారంగం లో పని చేస్తూ, విద్యా వేత్త,తనదైన శైలిలో సమకాలీన అంశాలపై పోరాటం చేస్తూ,అవినీతి జరిగిన సందర్భాల్లో ప్రశ్నించే వ్యక్తి శ్రీనివాస్ అని అన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పౌరుడికి న్యాయంగా దక్కాల్సిన హక్కులపై,సమాజంలో జరిగే అవినీతి,అక్రమాలు,హింసపై బాధ్యతగా పోరాటం చేస్తానని అన్నారు.తనపై నమ్మకంతో భాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా ఉపాధ్యక్షులు అశోక్,జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహానటుడు మాజీ ఎమ్మెల్యే గారు..!

**● కళాకారులను మోసం చేసిన గత పాలకులు... ● 9ఏళ్లుగా నిలిచిపోయిన కాళోజీ కళాక్షేత్రం 9నెలల్లోనే వైభవం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది... ● ఇచ్చిన మాటకు కట్టుబడి అన్నివిధాలా అభివృద్ధి చేస్తుంది మా ప్రభుత్వ హయాంలో.... ● గతపాలకులు పిల్లలర్లకు పరిమితమైన కాళోజి నిర్మాణం ● త్వరగతిన 45కోట్ల నిధులు కేటాయిం చి పనులను వేగవంతం చేసినం.. ● భారీ వర్షాల నేపథ్యం, కేంద్ర ఆర్థిక శాఖ అధికారుల రాష్ట్ర పర్యటన నేపథ్యంలో ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన వాయిదా...**



తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),సెప్టెంబర్8: కమిషన్ల కోసం అభివృద్ధికి ఆటంకంగా నిలిచి, కబ్జాలు చేస్తూ మహానగరాన్ని భ్రష్టు పట్టించి అన్ని తానై చేసి నేడు చిలకపలుకులు పలికే మాజీ ఎమ్మెల్యేకీ మహానటుడు అవార్డు ఇవ్వాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం రోజు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాళోజీ కళాక్షేత్రం గత పాలకుల చేతుల్లో కమిషన్ల కక్కుర్తి కోసం జాప్యం చేసి తొమ్మిది ఏళ్లు గడిపారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 8 నెలలలోపు ప్రారంభానికి సిద్ధం చేశామని అన్నారు. 95 కోట్ల నిధులు కేటాయిస్తూ గత ప్రభుత్వం చెప్పినప్పటికీ కేవలం 10 కోట్ల నిధులు అందించి పనుల నిర్మాణానికి జాప్యంగా నిలిచారు. నిర్మాణంలో దీన స్థితిలో ఉన్న కాళోజి కళక్షేత్రానికి నేడు పునర్ వైభవం తీసుకువచ్చామంటే ఇది కేవలం మా కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రుల యొక్క సహకారంతోనేనని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు నెలలు పార్లమెంటు ఎన్నికల్లో గడిచిపోయినప్పటికీ మిగిలిన సమయంలోనే యుద్ధ ప్రాతిపదికన పనులను వేగవంతం చేశామని రోజువారీగా 380 మంది కూలీలు నిత్యం పనులలో పాల్గొన్నారు. నిర్మాణ పర్యవేక్షణ పట్ల రాష్ట్ర మంత్రి నగర మేయర్,కూడా చైర్మన్, జిల్లా కలెక్టర్, కమిషనర్ మేమందరం ఎప్పటికప్పుడు పర్యవేక్షణలు చేశామని పేర్కొన్నారు.నయీమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం పట్ల పక్క నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు కనబడుతుంది. పదేళ్ల మీ ప్రభుత్వ హయాంలో రోజూ నయీమ్ నగర్ బ్రిడ్జి మీదనుంచి వెళ్లిన మీకు ఏ రోజైనా ఇది నిర్మాణం చేపట్టాలని కనిపించలేదా. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం కవులను కళాకారులను గౌరవించుకోవాలని కాళోజి కళక్షేత్ర నిర్మాణ పనులను వేగవంతం చేశామని అన్నారు. అభివృద్ధికి ఏ రోజు నేను ఆటంకం కాదని గత ప్రభుత్వ హయాంలో కేవలం పేపర్లకే పరిమితం చేసిన బ్రిడ్జ్ పనులను నేను శాసనసభ్యుడిగా గెలిచిన వెంటనే ముఖ్యమంత్రి దగ్గర ప్రత్యేక శ్రద్ధతో నిధులను కేటాయించుకొని, పనులకు టెండర్లు పిలిచి నిర్ణీత సమయంలో ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని అన్నారు. 15 ఏళ్లుగా మీరు చేసిన అభివృద్ధి ఎంత గడిచిన తొమ్మిదేళ్లలో నేను చేసిన అభివృద్ధి ఎంత అని నియోజకవర్గ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. మేధావిగా ఉద్యమకారుడుగా ప్రతి చోట పేరు చెప్పుకుంటూ కాళోజి నిర్మాణ నిధులకు నీ కమిషన్ కక్కుర్తి బయటపడింది. హైదరాబాద్ సచివాలయంలో ముఖ్యమంత్రి, మంత్రులు,అన్ని శాఖల అధికారుల నేతృత్వంలో సమీక్షా చేసి, కాళోజి కళక్షేత్ర నిర్మాణం పై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయడం జరిగింది అని గుర్తుచేశారు. మాజీ ఎమ్మెల్యే కి మహానటకిరీటి అవార్డు ప్రధానం చేయాలనీ ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా కోరుతానని ఏద్దేవా చేశారు. మీ నాయకుడు కేటీఆర్ కాళోజి ప్రారంబానికి వచ్చి పనులు ఏమి జరగలేదని వెనుతిరిగిన సంఘటన గుర్తుకు లేదా..! అని ప్రశ్నించారు. కవులను, కళాకారులను, ఉద్యమకారులను మోసం చేస్తూ, 15ఏళ్ళు పబ్బం గడిపిన నీచ చరిత్ర నీది, గెలిచినా నాటి నుంచి నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, ప్రజల సమస్యలను నా సమస్యలుగా భావిస్తు వెళ్తున్న తీరు నాది అని అన్నారు. మీ పాలనలో మీ నాయకుడిని (ముఖ్యమంత్రి )కలవాలంటే ఎమ్మెల్యే లు సైతం ఏన్నో అవస్థలు, అవమానాలు ఎదుర్కొన్నారు, నేడు ప్రజా ప్రభుత్వ హయాంలో ప్రతి సామాన్యుడికి మా ముఖ్యమంత్రి అందుబాటులో ఉంటున్నారు. ప్రజల సమస్యలను వింటున్నారు. శిలఫలకాల కోసం ఆరాటం లేదని, ప్రజల అభివృద్దే పెద్ద పేరు అని అభివర్ణించారు. కేవలం మీ అసమర్థ పనితనం బయటప డుతుందని అక్కసుతో ఈ రోజు మీడియా ముఖంగా జారుకుం టున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు ముఖ్యమంత్రి పర్యటన భారీ వర్షాల నేపథ్యంలో, రేపు కేంద్ర ఆర్థిక శాఖ అధికారుల పర్యటన నేపథ్యంలో వాయిదా వేయడం జరిగిందని, త్వరలో ముఖ్యమంత్రి పర్యటన వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ సమవేశంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు సువర్ణ అవకాశం: ఏఈ పాండు



తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్8: నర్సింహులపేట మండలంలో ని అన్ని గ్రామాలలో కరెంటు మీటర్లు లేని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ ఒక అవకాశాన్ని కల్పిస్తుంది అని మండల విద్యుత్ శాఖ ఏఈ పాండు అన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ సంబంధిత "డాక్యుమెంట్స్" ఇంటి పన్ను రసీదు, ఆధార్ కార్డు,రేషన్ కార్డ్, 938 రూపాయలు మీ గ్రామానికి సంబంధించిన లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్ లేదా అసిస్టెంట్ లైన్మెన్ మీ యొక్క గ్రామానికి వస్తారు కావున వారికి చెల్లిస్తే మీకు విద్యుత్ మీటర్ అమర్చడం జరుగుతుంది.ఈ రుసుము చెల్లించి రసీదు పొంది ఇట్టి అవకాశాన్ని వినియోగించుకో మండల ప్రజలకు ఆయన సూచించారు అని ఈనెల 17న ప్రజాపాలన జరగనుంది కావున వినియోగదారులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని అట్టి మీటరు గల నెంబరు ను ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోగలరు 200 యూనిట్ల గృహ జ్యోతి పథకమను వినియోగించుకోగలరని ఆయన అన్నారు.

# జలగం శేఖర్ సేవలు వెల కట్టలేనివి

**- ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు దూలం శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు తీగల కృష్ణారెడ్డి**




తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),సెప్టెంబర్8: సమాజాన్ని జాగృతం చేయడంలో జర్నలిస్టు జలగం శేఖర్ సేవలు వెలకట్టలేనివని ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు దూలం శ్రీనివాస్, టీ యూ డబ్ల్యూజే రాష్ట్ర నాయకులు తీగల కృష్ణారెడ్డి లు అన్నారు.ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జలగం శేఖర్ అకాల మృతికి సంతాపంగా ఆదివారం డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం ఎదుట డివిజన్ పరిధిలోని జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు.మీడియాలో శేఖర్ పాత్రను జర్నలిస్టులు గుర్తు చేసుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ....సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని, కుటుంబ క్షేమం వదిలి సమాజ క్షేమమే లక్ష్యంగా జర్నలిస్టులు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు.ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, వారిని మీడియా సంస్థలు,ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో శేఖర్ తనదైన గుర్తింపు తెచ్చుకున్నాడని, అందరితో కలివిడిగా ఉండి స్నేహభావం చాటే వాడని గుర్తు చేశారు.జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐజియూ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నాగపూరి అశోక్ గౌడ్,143 జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ రాజు,ఎలక్ట్రాన్, ప్రింట్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు దేవరకొండ కృష్ణ ప్రసాద్, గజ్జల వినోద్ రెడ్డి, జర్నలిస్టులు ఎ.కృష్ణ,యాదగిరి నాయక్,సాంబశివ,సాదు సుమన్,ఏకాంతం, భాస్కర్,జిలకర రాజు,రాంబాబు,దయాకర్, సురేందర్, అమీర్, పూర్ణచందర్, వీరాంజనేయులు, మహేష్,కిషన్, ఉపేందర్,దిలీప్,దేవేందర్,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో గాడి తప్పిన పరిపాలన

**- పక్కదారి పడుతున్న ప్రభుత్వ ఖజానా**

**- సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి**



తొలి అక్షరం/ మిర్యాలగూడ, సెప్టెంబర్8: గ్రామాలలో ప్రత్యేక పాలనతో ప్రజల బాధలు వర్ణానాతీతంగ తయారయ్యాయి అసలు ప్రభుత్వ యంత్రాంగం ఉన్నదా లేదా అన్నట్లు ప్రస్తుతం అనిపిస్తుంది ముఖ్యంగా సర్పంచ్ ల పాలనలో గ్రామసభలు జరిపి చిన్న పెద్ద సమస్యలు ఉంటే గ్రామ ప్రజలు నాయకులు గ్రామ సభ దృష్టికి తెచ్చేది,ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో అసలు గ్రామసభలు లేకుండ పోవడం వలన గ్రామాలలో ఉన్న సమస్యలపై ప్రజలు అధికారులకు చెప్తే నిధులు లేవు అని సమాధానం చెప్పి మరల అధికారులు గ్రామాలలో పనులు చేయకుండా ప్రభుత్వ నిధులు వచ్చినప్పుడు మాత్రం అభివృద్ధి పనులు చేయకుండ అక్రమంగా నిధులు డ్రా చేసుకుంటున్నారు, నిధులు డ్రా చేయడంమే కాకుండ కొన్ని గ్రామ పంచాయతీలలో కొంతమంది అధికారులు పంచాయతీ సిబ్బందితో పనులు చేయించిన వాటికి కూడా పై అధికారులతో కుమ్మక్కై'ఎంబి'లు పెట్టుకుని నిధులు డ్రా చేసుకుంటున్నారు.విషయం మండల అధికారుల దృష్టికి తీసుకుపోయినా మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలకే పరిమితమవుతున్నారు తప్ప సమస్యలు పరిష్కరించే పరిస్థితి లేదు కాబట్టి ప్రత్యేక అధికారుల పాలల్లో మొత్తం అవినీతిమయంగా మారిందని దీనిపై జిల్లా ఉన్నత అధికారులు చొరవ తీసుకొని అవినీతి జరగకుండ చర్యలు తీసుకోవాలని గ్రామాలలో గ్రామ సభలు జరిపినట్లయితే అధికారుల అవినీతిని అరికట్టే ఆస్కారం ఉంటుందని ప్రజా సమస్యలు తీర్చుటకు నిధులు సక్రమంగా ఉపయోగించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాదురు శశిధర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి,చారి,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు నా వంతు చేయుతనిస్తా..: బొమ్మరవేణి తిరుపతి

తొలి అక్షరం/రామడుగు, సెప్టెంబర్08: ఆటో డ్రైవర్లకు తన వంతు చేయూతనిస్తానని రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్ అన్నారు. రామడుగు మండల కేంద్రంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీరామాంజనేయ ఆటో యూనియన్ అధ్యక్ష కార్యవర్గాన్ని ఆదివారం రామడుగు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ గా ప్రయాణాన్ని మొదలుపెట్టి పది సంవత్సరాలు ఆటో డ్రైవర్ గా కొనసాగి ఆటో యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికై అంచెలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యానని తెలిపారు. నా రాజకీయ జీవితం కూడా ఆటో యూనియన్ నుండే మొదలైందని ఆటో యూనియన్ సమస్యల కోసం అహర్నిశలు పోరాడుతానని తెలిపారు. గత కొద్ది సంవత్సరాల నుండి యూనియన్ గౌరవ అధ్యక్షునిగా ఓబడా రాజకీయ నాయకున్ని ఎన్నుకున్నప్పటికీ ఇంతవరకు ఎలాంటి సహాయ సహకారం అందించలేదని, ప్రస్తుతం నన్ను గుర్తించి యూనియన్ గౌరవాధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్టు తెలిపారు. రోడ్డు మైసమ్మ గుడి నిర్మాణం కోసం నూతన బ్రిడ్జి దగ్గర స్థలం తీసుకొని మరి సొంత ఖర్చుతో గుడి కట్టిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరమైన తన సహాయ సహకారం ఉంటాయని, రాబోయే రోజుల్లో స్థానిక సంస్థలలో పోటీ చేయడానికి తనకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఉప సర్పంచ్ వడ్లూరి రాజేందర్, ఒగ్గు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఒగ్గేర రాజు జట్టుపల్లి వీరయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు కర్ణ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చందా అనిల్ కోశాధికారి అనుపురం మల్లేశం, ముఖ్య సలహాదారులు ఉత్తంకుమార్, పెసర కనకరాజు, మామిడి కుమార్, ప్రధాన కార్యదర్శి చంటి వెంకటేష్, రైటర్ చంటి బాబు, సహాయ కార్యదర్శి మామిడి శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్ గౌడ్, వేముల రాజేశం, ఉత్తం మల్లేశం, రాగం కనకయ్య, మాదం అనిల్,బోలమల్ల రవి, మొగులూరు రాజు, బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

